www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## అక్రమ షెడ్ లకు దుండిగల్ లో అడ్డేలేదు



3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 363 | బుధవారం | 23 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడి టూరిస్టులపై కాల్పులు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు మళ్లీ రెచ్చిపోయారు.. ప్రముఖ టూరిస్ట్ స్పాట్ పహల్‌గామ్‌లో పర్యాటకులను టార్గెట్ చేస్తూ కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 10 మందికి పైగా గాయాలయ్యాయి. ఒకరు మృతి చెందారు. గాయపడ్డ వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి భారీగా భద్రతా బలగాలు చేరుకున్నాయి. కాల్పులు జరిపిన ఉగ్రవాదుల కోసం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు జల్లెడపడుతున్నాయి. పహల్‌గామ్‌లో అమర్‌నాథ్ యాత్రికుల బేస్ క్యాంప్ ఉంటుంది. ఇప్పటికే అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యింది. ఇదే సమయంలో 2

### సౌదీ గగనతలంలో..

## ప్రధాని మోదీకి అరుదైన గౌరవం



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం సౌదీ అరేబియా చేరుకున్నారు. సౌదీలో ప్రధాని మోదీకి ఆపూర్వ స్వాగతం లభించింది. ప్రధాని విమానానికి రాయల్ సౌదీ వైమానిక దళానికి చెందిన 15 విమానం భద్రత కల్పించింది. భారతదేశం, సౌదీ అరేబియా మధ్య పెరుగుతున్న సంబంధాల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. సౌదీ అరేబియాను విశ్వసనీయ స్నేహితుడుగా, వ్యూహాత్మక మిత్రదేశంగా ఆయన 2

# లేడీ అఘోరీని అరెస్ట్

- పోలీసులకు మహిళ ఫిర్యాదు..బెదిరింపులకు పాల్పడినట్టు సదరు మహిళ పోలీసులకు ఫిర్యాదు
- లేడీ అఘోరీ, వర్షిణిలకు ఊహించని షాక్ తగిలింది. లేడీ అఘోరీ, వర్షిణిలను అరెస్ట్ చేశారు. చీటింగ్ కేసులో లేడీ అఘోరీని అరెస్ట్



తొలిఅడుగు, హైదరాబాద్ : కొత్త జంటకు హైదరాబాద్ పోలీసులు షాక్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్,మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో లేడీ అఘోరీతో పాటు వర్షిణిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరినీ ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ నుంచి హైదరాబాద్ తీసుకుని వస్తున్నారు.గత కొన్ని నెలల నుంచి లేడీ అఘోరీ పేరు సోషల్ మీడియాతో పాటు మీడియాలోనూ మారు మోగుతూ ఉంది. ఎప్పుడూ ఏదో ఒక వివాదంతో అఘోరీ వార్తల్లో నిలుస్తూ ఉంది. కొద్ది రోజుల క్రితం వర్షిణి అనే అమ్మాయిని పెళ్లి చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం ఈ జంట ఉత్తర ప్రదేశ్‌లో ఉంది. కొత్తగా పెళ్లయిన ఈ జంటకు హైదరాబాద్ పోలీసులు షాక్ ఇచ్చారు. 10 లక్షల రూపాయల మోసం కేసులో లేడీ అఘోరీని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్,మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో అదుపులోకి తీసుకున్నారు. లేడీ అఘోరీతో పాటు వర్షిణిని కూడా అక్కడినుంచి హైదరాబాద్‌కు తీసుకు వస్తున్నారు.

### భారత్ కు ఎఫ్-35 యుద్ధ విమానాలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై చర్చల విధివిధానాలు ఖరారయ్యాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రకటించారు. తన 2

### భర్తను చంపేందుకు గూగుల్‌లో వెతికిన పల్లవి



- మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ హత్య కేసులో భార్య పల్లవి అరెస్ట్
- మెడ నరాలు కోసి చంపడంపై గూగుల్‌లో వెతికిన పల్లవి

తొలిఅడుగు, న్యూఢిల్లీ : కర్ణాటక మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ (68) హత్య కేసులో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన భార్య పల్లవి (64), భర్తను హత్య చేయడానికి ముందు కొన్ని రోజుల పాటు హత్య చేసే మార్గాల గురించి ఇంటర్నెట్‌లో అన్వేషించినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఆదివారం రాత్రి బెంగళూరులోని 2

### భూ భారతి చట్టంతో

## రైతుకు మేలు

- సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు అందజేస్తాం
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



తొలిఅడుగు, హైదరాబాద్ : గత పాలకులు ధరణి పేరుతో రాష్ట్రంలోని రైతులందరినీ దగా చేశారని, అప్పటి అధికార పార్టీ నాయకులు లక్షలాది ఎకరాల భూమి పేరుతో కోట్లాది రూపాయలు దిగమింగారని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని 2


### రాహుల్ లేఖ..

## రేవంత్ స్పందన



తొలిఅడుగు, హైదరాబాద్ : ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాహుల్ ప్రేరణ రేకెత్తించే ఆలోచన తనని కదిలించిందని ట్విట్టర్ ద్వారా సీఎం తెలిపారు. రాహుల్ లెటర్‌ను చారిత్రక నగరం హిరోషిమాలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం ముందు చదివినట్లు వెల్లడించారు. రాహుల్ ప్రేరణ కలిగించే ఆలోచనలకు అనుగుణంగా, గర్వించదగ్గ భవిష్యత్‌ను నెలకొల్పడం కోసం ముందుకు వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిన్న(సోమవారం) సీఎం రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. తెలంగాణలో వేముల రోహిత్ చట్టాన్ని అమలు చేయాలని రాహుల్ లేఖలో కోరారు. రోహిత్ వేముల, పాయల్ తార్వీ, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్ ఉన్న యువకులు అర్ధాంతరంగా జీవితాలు ముగించారని లేఖలో పేర్కొన్నారు. ఇలాంటి ఆత్మహత్యలను నివారించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో యువత ఆత్మహత్యలను ఆపేందుకు కొత్త చట్టం తీసుకురావాల్సిన 2

### ఏపీని దోచుకుంటున్నారు



వైసీపీ పీఏసీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై జగన్ తీవ్ర విమర్శలు

తొలిఅడుగు, అమరావతి : కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) 2

## జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడి
# టూరిస్టులపై కాల్పులు

మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాదులు కాల్పులు జరపడం తీవ్ర కలకలం రేపింది. ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడ్డ ఓ మహిళా టూరిస్ట్ సమాచారం ఇవ్వడంతో కాల్పుల ఘటన గురించి అధికారులకు సమాచారం అందింది. ఉగ్రవాదుల కాల్పుల్లో పర్యాటకులతో పాటు స్థానికులకు కూడా గాయాలైనట్టు తెలుస్తోంది.

# సౌదీ గగనతలంలో ప్రధాని మోదీకి అరుదైన గౌరవం

మొదటిపేజీ తరువాయి

అభివర్ణించారు. 2019లో వ్యూహాత్మక భాగస్వామ్య మండలి ఏర్పడినప్పటి నుండి, ద్వైపాక్షిక సంబంధాలలో గణనీయమైన విస్తరణ జరిగిందని ఆయన అన్నారు. సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్, ప్రధానమంత్రి హిజ్ రాయల్ హైనెస్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు తన రెండు రోజుల సౌదీ అరేబియా పర్యటన గురించి ప్రధాని నరేంద్ర మోదీ ఒక పోస్ట్‌లో తెలియజేశారు. ప్రధానమంత్రి మోదీ తన రెండు రోజుల గల్ఫ్ దేశ పర్యటనలో భాగంగా త్వరలో జెద్దా చేరుకుంటారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, ప్రజల మధ్య సంబంధాల రంగాలలో రెండు దేశాలు పరస్పరం ప్రయోజనకరమైన, బలమైన భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసుకున్నాయని ప్రధాని మోదీ అన్నారు.

# భర్తను చంపేందుకు గూగుల్‌లో వెతికిన పల్లవి

మొదటిపేజీ తరువాయి

హెచ్ఎస్ఆర్ లేఅవుట్‌లోని వారి నివాసంలో ఓం ప్రకాశ్ దారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసుకు సంబంధించి పల్లవిని సోమవారం అరెస్టు చేసి, 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, పల్లవి ఫోన్‌ను పరిశీలించగా మెడ వద్ద నరాలు, రక్తనాళాలు కోయడం ద్వారా ఒక వ్యక్తిని ఎలా చంపవచ్చనే దానిపై ఆమె గూగుల్‌లో వెతికినట్లు తెలిసింది. గత ఐదు రోజులుగా ఆమె ఇలాంటి సమాచారం కోసమే అన్వేషిస్తున్నట్లు సెర్చ్ హిస్టరీ ద్వారా తెలుస్తోందని పోలీసు అధికారులు పేర్కొన్నారు. హత్యకు ముందు ఓం ప్రకాశ్ ముఖంపై పల్లవి కారం చల్లి, ఆ తర్వాత కత్తితో పలుమార్లు పొడిచి చంపినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. మరోవైపు, పల్లవి గత కొంతకాలంగా స్కిజోఫ్రెనియా వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నట్లు కూడా సమాచారం. అయితే, భర్త తనను గృహ హింసకు గురిచేసేవాడని, అందుకే ఈ దారుణానికి పాల్పడ్డానని ఆమె ఆరోపిస్తున్నారు. కోర్టు నుంచి జైలుకు తరలిస్తున్న సమయంలో మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, 'గృహ హింస' అంటూ పలుమార్లు వ్యాఖ్యానించారు.

# రాహుల్ లేఖ.. రేవంత్ స్పందన

అవసరం ఉందని రేవంత్ రెడ్డికి సూచించారు. కాగా.. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రోహిత్ వేముల మరణం తర్వాత రోహిత వేముల చట్టం తీసుకురావాలని అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ పట్టుబట్టారు. ఈ అంశంపై దేశం వ్యాప్తంగా చర్చ జరిగింది. తాము అధికారంలోకి వస్తే రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని, ఈ చట్టం ద్వారా యూనివర్సిటీల్లో, విద్యాసంస్థల్లో జరుగుతున్న కుల వివక్షతను ఆపవచ్చని, అరికట్టవచ్చని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు. తాజాగా రెండు రోజు క్రితం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ ఓ లేఖ రాశారు. ఆ లేఖలో రోహిత్ వేముల చట్టమే రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేయాల్సిందిగా ఆయన అభ్యర్థించారు. అలాగే నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా రాహుల్ లేఖ రాశారు. ఆ లేఖలో రోహిత్ వేముల చట్టం అవసరం ఏంటి, దాని ప్రాముఖ్యత ఏంటి, అది రావాల్సిన ఆవశ్యకత ఏంటి అనే అంశాలను సీఎం రేవంత్‌కు స్పష్టం చేస్తూ లేఖ రాశారు. ఆ లేఖపై ఇప్పుడు తాజాగా సీఎం రేవంత్ స్పందించారు. ఆ లేఖను ట్విట్టర్ అకౌంట్‌లో పెడుతూ.. దానికి సమాధానంగా కొన్ని అంశాలను, కొన్ని వ్యాఖ్యలను రాసుకొచ్చారు. రేవంత్ ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్నారు. జపాన్‌లోని హిరోషిమాలో పర్యటిస్తున్నారు. ఒక చారిత్రాత్మక నగరంలో ఉన్న రేవంత్.. అక్కడ ఉన్న గాంధీజీ విగ్రహాన్ని సందర్శించి.. అక్కడ ఈ లేఖను చదివినట్లు ఆయన పేర్కొన్నారు. రాహుల్ ఏం ఆలోచించినా.. దేశం కోసం, దేశ ప్రజల కోసమే అని సోషల్ జస్టిస్ కోణంలోనే ఆలోచిస్తారని తెలిపారు. ఈ ఆలోచన, లేఖలో పేర్కొన్న అంశాలను తనను ఎంతగానే ప్రేరణ కలిగించాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ చట్టంపై చర్చ జరిగి దాన్ని అమలు చేసే అవకాశం ఉంది. రోహిత్ వేముల చట్టం తీసుకురావడం వల్ల యూనివర్సిటీల్లో జరుగుతున్న కులవివక్షతను ఆపే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్న మాట. ముందుగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దీన్ని అమలు చేస్తే భవిష్యత్‌లో మిగితా రాష్ట్రాల్లో కూడా తీసుకురావచ్చు అని రాహుల్ గాంధీ భావిస్తున్నారు.

# భారత్ కు ఎఫ్-35 యుద్ధ విమానాలు

మొదటిపేజీ తరువాయి



భారత పర్యటనలో భాగంగా జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీల దార్శనికతను సాకారం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. అమెరికా, భారత్ రెండూ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటున్నారని వాన్స్ స్పష్టం చేశారు. భారత్‌తో న్యాయమైన వాణిజ్య భాగస్వామ్యాన్ని ట్రంప్ ప్రభుత్వం కోరుకుంటుందని, భాగస్వామ్య దేశాలతో మంచి ఒప్పందాలు చేసుకోవడానికి అమెరికా సిద్ధంగా ఉందని వాన్స్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. భారత్‌కు అమెరికా ఇంధనంతో పాటు, అత్యాధునిక ఎఫ్35 యుద్ధ విమానాలను విక్రయించడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సోమవారం రాత్రి ఢిల్లీ నుంచి జైపూర్ చేరుకున్న జేడీ వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్, వారి ముగ్గురు పిల్లలు ఇవాన్, వివేక్, మిరాబెల్‌లకు రాజస్థాన్ ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. మంగళవారం ఉదయం వారు చారిత్రక ఆమెర్ కోటను సందర్శించారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఉప ముఖ్యమంత్రి దియా కుమారి వారికి స్వాగతం పలికారు. అలంకరించిన ఏనుగులు, రాజస్థానీ సంప్రదాయ నృత్యాలు, కళారూపాలతో వాన్స్ కుటుంబానికి ఆత్మీయ ఆహ్వానం లభించింది. వారి పర్యటన నేపథ్యంలో ఆమెర్ కోటను సందర్శకులకు 24 గంటల పాటు మూసివేశారు.

అంతకుముందు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ విస్తృత స్థాయి చర్చలు జరిపారు. రక్షణ సహకారం, ఇంధనం, ఆధునిక సాంకేతికతలు, వాణిజ్య సంబంధాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఇరు దేశాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించడాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. భారత్‌కు తాము భాగస్వాములుగా వచ్చామని, సంబంధాలను బలోపేతం చేసుకోవడమే తమ లక్ష్యమని జైపూర్ ప్రసంగంలో వాన్స్ అన్నారు. "గతంలో కొన్నిసార్లు వాషింగ్టన్ ప్రధాని మోదీకి బోధించే వైఖరితో వ్యవహరించింది. మేము దానికోసం ఇక్కడకు రాలేదు," అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీకి ఉన్న ప్రజాదరణ అమోఘమని, ఆయన రేటింగ్‌లు తనకు అసూయ కలిగించేలా ఉన్నాయని తాను మోదీతో అన్నట్లు వాన్స్ తెలిపారు.

# ఏపీని దోచుకుంటున్నారు

మొదటిపేజీ తరువాయి



సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కక్ష సాధింపు రాజకీయాలు పెరిగిపోయాయని, వ్యవస్థలను దిగజార్చుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలలో పారదర్శకత లోపించిందని జగన్ విమర్శించారు. విశాఖపట్నంలో సుమారు రూ. 3 వేల కోట్ల విలువైన భూమిని ఎలాంటి గుర్తింపు లేని సంస్థకు కేవలం ఒక్క రూపాయికే కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా, లులూ గ్రూపునకు రూ.2,000 కోట్ల విలువైన భూమిని అప్పగించారని మండిపడ్డారు. రాజధాని అమరావతిలో నిర్మాణ పనుల అంచనాలను భారీగా పెంచి, ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. గతంలో రూ. 36 వేల కోట్లుగా ఉన్న పనుల అంచనాలను, సిమెంట్, స్టీల్ ధరలు పెరిగాయనే సాకుతో ఇప్పుడు రూ. 77 వేల కోట్లకు పెంచారని జగన్ ఆరోపించారు. జ్యుడీషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ వంటి పారదర్శక విధానాలను తొలగించి, మొబిలైజేషన్ అడ్వాన్సులను తిరిగి తీసుకురావడం ద్వారా దోపిడీకి ఆస్కారం కల్పిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని, తమ ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులను లక్ష్యంగా చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును ఆయన ఖండించారు. ఇది కక్ష సాధింపు రాజకీయాలకు పరాకాష్ఠ అని అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డిని, పెద్దిరెడ్డి కుటుంబాన్ని కూడా లక్ష్యంగా చేసుకుని, లేనిపోని ఆరోపణలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కీలక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి అరెస్టులు, ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన మద్యం విధానం విప్లవాత్మకమైనదని అన్నారు.

# భూ భారతి చట్టంతో రైతుకు మేలు

మొదటిపేజీ తరువాయి



రైతు వేదికలో అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచం దర్ లతో కలసి భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహి ంచిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎవరి భూమి వారికి చెందే విధంగా పట్టాలు అందజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని, గతంలోని ధరణి పోర్టల్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందకపోవడంతో వారికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని, నేడు నిజమైన రైతులకు పట్టాలు అందజేసి ప్రభుత్వ ఫలాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామాలలోని భూ సమస్యలు స్థానిక తాహసిల్దార్ తో పరిష్కారం కానిపక్షంలో ఆర్డిఓ, కలెక్టర్, సీసీఎల్ఏ ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, భూముల విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుపేద రైతులకు ఒక్క ఎకరం భూమి సైతం అప్పటి పాలకులు ఇవ్వలేదని, నేటి ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల సమస్యలున్న భూములను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మంగపేట మండల పరిధి లోని 38 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులకు చెక్కులను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జీ, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, తహసిల్దార్ రవీందర్, ఎం పి డి ఓ భద్రు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి చేరాలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఇంటర్ ఫలితాల్లో శ్రీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థుల ప్రభంజనం

- ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో 468/470
- ఇంటర్ సెకండ్ ఇయర్ లో 994/1000 మార్కులు
- విద్యార్థులను అభినందించిన ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యం




తొలి అడుగు, శేరిలింగంపల్లి: మంగళవారం తెలంగాణ లో విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు సత్తా చాటారు. అద్భుతమైన ఫలితాలతో రాష్ట్ర స్థాయిలో నెంబర్ 1 స్థానంలో నిలిచారు. ఎంపీసీ లో ఫస్ట్ ఇయర్ లో 470 మార్కులకు గాను 468 మార్కులను ఆరుగురు విద్యార్థులు సాధించారు. 468 మార్కులతో లక్ష్మి ప్రసాద్, పి అశ్రీత, రక్షిత, శృతి, సహస్ర, స్నిగ్ధతో పలువురు సాధించారు. బైపీసీలో 440 మార్కులకు గాను 438 మార్కులతో శ్రీనిత, 437 మార్కులతో మధురిమా సత్తా చాటారు. ఎంఈసీ లో 500కు గాను 496 మార్కులతో వికాస్ కుమార్, సిఇసి లో 500కు 491 మార్కులతో రాశి కుమారి అగ్రస్థానంలో నిలిచారు. ఇంటర్ సెకండ్ ఇయర్ లో బైపీసీలో 1000 మార్కులకు గాను 994 మార్కులతో ఏ వైశాలి, ఎంపీసీ లో 1000 మార్కులకు గాను 993 మార్కులతో హర్షిని, ప్రజ్వలిత రెడ్డి, పి. మృదుల మొదటి స్థానం లో నిలిచారు. ఎం ఇ సి లో 1000 మార్కులకు గాను 983 మార్కులతో మనీషా సిర్వి, సీఈసీ లో 1000 మార్కులకు గాను 981తో తబస్సుబు మొదటి స్థానం ను సాధించారు. పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక, విద్యార్థుల నిర్విరామ కృషి, తల్లిదండ్రులు అధ్యాపకుల ప్రోత్సాహము వలన ఈ ఫలితాలు సాధ్యం అయ్యాయని ఎస్సా ర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల ప్రతినిధులు తెలిపారు. అలాగే ఈ నెల 19న ప్రకటించిన జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. 48 పి.సాక్షి, 60 ఎం.అరుణ్, 246 బి.వినోద్, 299 ఎ.రాకేష్, 528 శ్రీ హర్షిణి, 647 కె.అక్షయ్ కుమార్, 740 కె.రాజరతన్ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ప్రతీ విద్యార్థి పట్ల వ్యక్తి గత శ్రద్ధ చక్కని ప్రణాళిక వలన ఈ ఫలితాలు అన్నారు. కేవలం కొంత మంది విద్యార్థులకు పరిమితం కాలేదన్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్ ఏ సంతోష్ రెడ్డి, డీజీఎం బీ భగవాన్ రెడ్డి, అకాడమీక్ డైరెక్టర్ కే శ్రీనివాస్, జోనల్ ఇంచార్జి నరేష్ చౌదరి, డిన్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి : కిరణ్ యాదవ్



తొలి అడుగు, శేరిలింగంపల్లి: విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని అందు కోసం పక్కా ప్రణాళికతో విద్యను అభ్యసించాలని బీఎస్ఎన్ కిరణ్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం షంసిగూడలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాద్యాయులు ప్రింటింగ్ కు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన రెండు ప్రింటింగ్ మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పాఠశాలకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు యశ్వంత్, రాజు, తదితరులు ఉన్నారు.

# అక్రమ షెడ్ లకు దుండిగల్ లో అడ్డెలేదు

తొలి అడుగు, కత్బుల్లాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 22: మేడ్చల్ జిల్లా కత్బుల్లాపూర్, దుండిగల్ మున్సిపాలిటీ గండ్డిమైసమ్మ నుండి రింగ్ రోడ్డు రహదారి లో అక్రమ షెడ్ నిర్మాణదారాలు బరి తెగిస్తున్నారు. మున్సిపల్ నిబంధనలను బేఖాతారు చేస్తూ పెద్ద మొత్తం లో ఎగనామం పెడుతున్న వీటిని చూస్తూ చూడనట్లు వదిలేయడం ఏమిటి అని పలువురు చర్చించుకుంటునారు. దుండిగల్ పట్టణ ప్రనాలిక విభాగం అధికారులుదే హవా వీరిని కలసి మాటలాడుకుంటే ఓ లెక్క ఉంటది లేదంటే షెడ్ కూలిపోతది అని పలువురు చెవు లుకొరకుంటున్నారు.

ఇప్పటివరకు షెడ్లు పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ముడుపులు గట్టిగానే ముట్టాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. దుండగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ నుండి నర్సాపూర్ హైవే లో ఒక్కటి, దుండగల్ మున్సిపల్ కు కూతవేటు దూరంలో టెక్ మహిహేంద్ర ప్రక్కన చేరువుకి దగ్గరలో మరొకట్టి కమర్శియల్ ,షెడ్ లు నిర్మిస్తున్న వీటి పై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదు కొత్త కమీషనర్ వచ్చినా చర్యలు మాత్రం శూన్యం అని ప్రశ్నినిస్తున్నారు. ఇకనైనా కొత్త కమీషనర్ చర్యలు తీసుకొని మున్సిపల్ ఆదాయానికి గండి పడకుండా చూడాలని కోరుతున్నారు.







## శ్రీ చైతన్యలో ఘనంగా కిండర్ గార్డెన్



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది, ఏప్రిల్ 22 :జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో కిండర్ గార్డెన్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు, పాఠశాలలో కరాట విద్యార్థులు చేసిన పలు విన్యాసాలు పలువురుని అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ మా పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు దీటుగా పనిచేయడం జరుగుతుంది అని తెలిపారు, ఇలాంటి ప్రోగ్రామ్ చేసిన కిండర్ గార్డెన్ కావచ్చు ,కరాటే కావచ్చు, చిల్డ్రన్స్ డే ఏ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించిన అదనంగా తల్లిదండ్రుల నుండి ఒక్క రూపాయి కూడా తీసుకొని పాఠశాల అది ఏదైనా ఉంది అంటే శ్రీ చైతన్య పాఠశాల మాత్రమే అనీ మీ అందరి కృషి ఇలాగే కొనసాగితే మా పాఠశాల లో ఉన్నత పాఠశాల స్థాపించడం జరుగుతుందని తెలిపారు.కుంగ్ పూ కరాటే విద్యార్థుల చేతుల మీద నుండి కరాటే మాస్టర్ ప్రవీణ్ బైకును వారి చేతుల మీద నుండి తీసుకపోవడాన్నీ పలువురు అభినందించారు. అనంతరం కిండర్ గార్డెన్ విద్యార్థులకు కిండర్ గార్డెన్ సర్టిఫికెట్, వారి ప్రోగ్రెస్ ను కరస్పాండెంట్ టీచర్లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎండి శహిదొద్దిన్, వైస్ ప్రిన్సిపల్ ఏ.జ్యోతి, పాఠశాల టి పి టీచర్ మమత, పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, శ్రావణి, సమత, అంజలి, కార్తిక, నవ్య,వి.శిరీష, సాహితి, జి. శిరీష,స్వప్న, సువర్ణ, అనూష, అండాలు, మంజు భార్గవి, రజిత, మల్లీశ్వరి, శ్రీలేఖ, వనజ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# వరి ధ్యానం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి :- ఏప్రిల్ 22 : ధర్మారం మండలం లో పలు గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజున ప్రారంభించిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు.లి అనంతరం ధర్మారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన నూతన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతుల వద్దు కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



తొలి అడుగు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా., ఏప్రిల్ 22 : ఇటీవల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన చిర్ల జగ్గిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ తాడేపల్లి ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమ అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు.

## ధర్మారం 22 రచ్చపల్లి పాఠశాల అందరికీ ఆదర్శం

– జిల్లా విద్యాధికారి మాధవి దేశ్ పాండే



తొలిఅడుగు, ధర్మారం: ధర్మారం మండలం రచ్చపల్లి ప్రాథమిక పాఠశాల అందరికీ ఆదర్శమని ఈ పాఠశాలలో చక్కని విద్యాభ్యాసాన్ని అందిస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయులని జిల్లా విద్యాశాఖ అధికారిణి మాధవి దేశ్ పాండే అన్నారు.సోమవారం అర్ధ రాత్రి వరకు కొనసాగిన పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని అనుభవము, అర్హత,అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నారని తెలిపారు. ఈ సంవత్సరం నిర్వహించిన ఎఫ్. ఎల్. ఎన్ కార్యక్రమం లో రచ్చపల్లి పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో అగ్రస్థానాన్ని అగ్రస్థానాన్ని పొందారని అన్నారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు ఒక గొప్ప ఛాలెంజ్ విసిరారని ప్రైవేటు పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులతో రచ్చపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పోటీ పెడితే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకన్నా ప్రైవేట్ లో చదివే విద్యార్థులు ఏ అంశంలోనైనా గెలిస్తే 500 రూపాయలు ఇస్తామని ఒకవేళ ప్రైవేట్ లో చదువుతున్న విద్యార్థులు ఓడిపోతే రచ్చ పల్లి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని సవాలు విసిరారన్నారు.ఇక్కడి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పడుతున్న శ్రమకు ఈ ఛాలెంజ్ నిదర్శనం అన్నారు. వీరి శ్రమ ఫలించి రాష్ట్ర స్థాయిలో గర్తింపు పొందటం మన పెద్దపల్లి జిల్లాకు గర్వకారణమని కొనియాడారు.ఈ సందర్భంగా మాధవి పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని శాలువా మెమంటోలతో ఘనంగాసత్కరించారు ఇక్కడి విద్యార్థుల తల్లిదండ్రులు చక్కని సహకారం అందిస్తున్నారని తెలిపారు. పాఠశాల వార్షికోత్సవ నిర్వహణలో తల్లిదండ్రుల పాత్ర మరువలేమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి నూతి మల్లన్న వాఖ్యాతగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనాచార్యులు,ఏఏపీసీ చైర్ పర్సన్ తాళ్ల పెల్లి ప్రమీల, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వేణుగోపాల్ రెడ్డి, రచ్చపల్లి హైస్కూల్ హెడ్మాస్టర్ గోగుల రామన్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం సముద్రాల సంపత్ కల్, లక్ష్మణ్,మండలం లోని వివిధ ప్రాంతల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతనంగా ఎంపికైన ఆర్మీ జవాన్ కు సన్మానం.



తొలిఅడుగు గజ్వేల్ ఏప్రిల్ 22: ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ ఆధ్వర్యంలో ఎంపికైన వరుణ్ నీ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పురుషోత్తం రెడ్డి గారు మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున ఆర్మీ రంగంలోకి యువత ని ప్రోత్సహించి ఆర్మీలో జాయిన్ అయ్యేటట్లు చూడాలని ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ (రిటైర్ ఆర్మీ )నీల చంద్రం కు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో తోగుట సీఐ లతీఫ్ పాల్గొన్నారు.

## జనగామ పట్టణంలో గణేష్ స్ట్రీట్ లో జిల్లా సంఘశేమా శాఖ ఆధ్వర్యంలో. పోషణ.పక్షోత్సవాలు

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 22 :జనగామ పట్టణంలో గణేష్ స్ట్రీట్ లో జిల్లా సంఘశేమా శాఖ ఆధ్వర్యంలో. పోషణ.పక్షోత్సవాలు జరిగాయి ఈ పక్షోత్సవలకు ముఖ్య. అతిధిగా ఆ శాఖ. జిల్లా అధికారి ఫ్లోరెన్స్ హాజరై ప్రారంభించారు ఈ వక్షోత్సవాలో పోషణ కలిగిన ఆహార పదార్థాలు వాడాలని ప్రదర్శన ద్వారా. ఆహార పదార్థాలను ఉత్పత్తులను ప్రదర్శించారు ఈ ప్రదర్శనలో కళాకారుల చేత అట పాట ద్వారా అవహాగహన కల్పించారు.



## వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

– భారత రాష్ట్ర సమితి నాయకులు రిప్పల స్వామి ముదిరాజ్



తొలి అడుగు, కుకునూరుపల్లి మండలం : ముద్దాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రిప్పల స్వామి ముదిరాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు అందరు ఈ నెల 27న వరంగల్లో పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు అధికారంలో కేసీఆర్ లేని లోటును ప్రస్తుతం గుర్తించారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల ప్రభుత్వమని చెప్పి ప్రజలను మోసం చేయడం జరుగుతుంది ఇప్పటివరకు పూర్తిగా రైత రుణమాఫీ కాలేదు కళ్యాణ లక్ష్మి తులం బంగారం అని చెప్పి రాష్ట్ర లో ఎక్కడా కూడా ఇచ్చిన దాఖలాలు కూడా లేవు నిరుద్యోగులకు క్యాలెండర్ అని చెప్పి ప్రస్తుతం ఒక నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా ప్రజా పాలన కాలమును వృధా చేయడం జరుగుతుంది గత కెసిఆర్ పది సంవత్సరాల పరిపాలనలో ప్రతినిత్యం ప్రజల కోసం రైతుల కోసం ఆలోచించిన మనసున్న నాయకులు కెసిఆర్ మాత్రమేనని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం పోయిందని తెలియజేయడం జరిగింది రాబోయే రోజుల్లో మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేయడం జరిగింది కావున ఆదివారం నాడు జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని రిప్పల స్వామి తెలపడం జరిగింది.

## డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన డి ఆర్ సి సి

తొలిఅడుగు, ప్రజ్ఞపూర్ : డోర్ %శీ% డోర్ కలెక్షను చేయు డ్రైవర్లకు, శానిటేషన్ జవాన్లకు మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ గారికి ఇంటింటా చెత్త సేకరణ చేసేటప్పుడు ప్రజల నుండి తడి, పొడి చెత్తను వేరు చేసెల వారికి అవగాహన కలిపించాలని మరియు పట్టణంలో చెత్త సేకరణ విషయంలో ఎలాంటి సమస్యలను లేకుండా చూడాలని తెలియజేసారు.

2. అదేవిధముగా %ణ=జజ% లోని మెటీరియల్ ను వెంటనే రీసైక్లింగ్ కి పంపించాలని మరియు ప్రతి మంగళవారం, శుక్రవారం పొడి చెత్త సేకరణ చేయాలని తెలియజేసారు. కమీషనర్ గారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ప్రతి మంగళవారం మరియు శుక్రవారం పొడి చెత్తను వేరుగా ఇవ్వాలని మిగితా రోజులు తడి చెత్తను వేరుగా ఇవ్వాలని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గారు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.



## లక్షలాదిగా తరలివెళదాం.. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం.

తొలిఅడుగు, ములుగు : బిఆర్ఎస్ చలో వరంగల్ రజతోత్సవ సభ సందర్భంగా ఈరోజు ములుగు మండలంలోని కేయమ్ఆర్ ఫంక్షన్ హాల్లో ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జహంగీర్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిగార్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేసిన ఈ కార్యక్రమంలో ములుగు మండల పిఎసిఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జుబేర్ పాషా జడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్ ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు అధ్యక్షులు లింగారెడ్డి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగిశెట్టి గణేష్ గుప్తా బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ కొమ్ము నవీన్ కుమార్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నర్సింహా రెడ్డి ఎంపీటీసీలు రాజేందర్ రెడ్డి హరిబాబు సర్పంచులు బాలకృష్ణ భూపాల్ రెడ్డి సుదర్శన్ చంద్రం సత్యనారాయణ మల్లేష్ బంగ్లా గణేష్ కృష్ణ గౌడ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ నాగేష్ బాప్ రెడ్డి కరుణాకర్ రెడ్డి దాసరి కనకేష్ రవీందర్ యాదవ్ మరియు ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## రోజు రోజుకు పెరుగుతున్న బీసీ సైన్యం



%తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : జల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీని మండల మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ బీసీ సేన అధ్యక్షుడు గౌరవనీయ బర్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ"గ్రామ స్థాయిలో మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బీసీ సామాజికవర్గంలో అద్భుతమైన మార్పు సాధ్యమవుతుంది. ప్రతి బీసీ మహిళ సమాజ మార్పుకు చైతన్యంగా నిలవాలి" అని అన్నారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షుడు గౌరవనీయ పసుపుల ప్రశాంత్ (షాద్‌నగర్) మాట్లాడుతూ ఇందిరానగర్ గ్రామ మహిళా కమిటీ బలంగా ఏర్పడటం ద్వారా బీసీ మహిళలు సామాజికంగా, రాజకీయంగా మరింత ముందుకు రావడానికి ఇది వేదికగా నిలుస్తుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ సుధాకర్, యువజన జిల్లా కార్యదర్శి దేశముని శివ, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, శాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ భూషణ్ నరేష్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, ఫరూఖ్‌నగర్ మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ, టౌన్ మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి, సుగిరి శారద గౌడ్, ప్రచార కార్యదర్శి చేరుకు మమత, మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్, అసెంబ్లీ యువజన అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు మల్కాపురం రవి, చెన్న బాలరాజ్ పాల్గొన్నారు.అలాగే స్రవంతి, అందే పుష్పమ్మ, ప్రచార కార్యదర్శి ఏలూరు వసంత, హాజీపల్లి గ్రామ మహిళా అధ్యక్షురాలు సింగారం సరళ తదితర మహిళా నాయకులు పాల్గొని కమిటీకి అభినందనలు తెలిపారు.ఇందిరానగర్ గ్రామంలో బీసీ సేన మహిళా విభాగం బలపడటం ద్వారా, బీసీ హక్కుల సాధన మరింత దృఢంగా కొనసాగుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఓడినవాడే నిజమైన గెలుపు ఎలా ఉండాలో చూపించగలడు..



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : ఇంటర్ ఫలితాలు విడుదలైన ఈ సమయంలో, ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులై విజయాన్ని అందుకున్న విద్యార్థులందరికి హృదయపూర్వక అభినందనలు. మీరు చూపిన కృషి, పట్టుదల తప్పకుండా అభినందనీయమైనవి. మీరు రేపటి భారత భవిష్యత్తు నిర్మాణానికి స్ఫూర్తిగా నిలవాలి.అయితే, ఈ సందర్భంలో ప్రత్యేకంగా పేయిల్ అయిన విద్యార్థుల గురించి మాట్లాడాలి అనిపిస్తోంది. ఎందుకంటే మీరు ప్రస్తుతం గుండెల్లో ఏదో భారం మోస్తున్నారు. కానీ అది శాశ్వతం కాదు, అది ఓ తాత్కాలిక జారుడు బండిని మించినది కాదు.పరీక్షలో ఓడిపోతే జీవితంలో ఓడిపోయినట్టు కాదు.బహుశా మీరు ప్రయత్నించారు, కానీ కొన్ని కారణాల వల్ల ఫలితాలు అనుకున్నట్టు రాలేదేమో. అది మీ లోపం కాదు, అది ఒక అవకాశం మీరు ఎంత బలంగా తిరిగి రావాలో తెలియజేసే పరీక్ష పెయిల్ అయ్యారని గుండె చెదరుకోవద్దు. విజయానికి వెళ్లే దారి చిన్న చిన్న ఓటముల గుండా పోతుంది. ఈ ఫలితాలు మీ నిజమైన సామర్థ్యానికి కొలమానం కావు. మీ శ్రమకు విలువ ఇవ్వండి, మీ కలలకు మళ్లీ రైల్ ఎక్కించండి. మళ్లీ ప్రయత్నించండి, ఈ సారి గెలుపు తప్పదనే నమ్మకం పెంచుకోండి. నేను వ్యక్తిగతంగా మీకోసం ఉన్నాం. మీరు ఎక్కడ కూలిపోతే అక్కడే మిమ్మల్ని లేపేందుకు, ముందుకు నడిపించేందుకు మేమున్నాం.మీరు గెలవాలి. మీ కుటుంబానికి గర్వకారణంగా నిలవాలి. ఈరోజు పేయిల్ అయినా, రేపు మీరు టాపర్స్ లిస్ట్‌లో ఉండాలన్నదే మా ఆకాంక్ష.

## మేడే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను పదును పెడతాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**



తొలిఅడుగు జనగామ, ఏప్రిల్ 22: మే ఒకటో తారీకు నాడు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణ కేంద్రంలోని అన్ని వార్డ్ లలో సిపిఎం సిఐటియు జెండాలు ఆవిష్కరించాలని మేడే కార్యక్రమంలో కార్మికులు, రైతాంగం, కూలీలు, ప్రజలందరూ పాల్గొని మేడే ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పిలుపునిచ్చారు

మంగళవారం సిపిఎం జనగామ పట్టణ కార్యాలయంలో జనగామ శాఖ కార్యదర్శిల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి సిపిఎం జనగా పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా

కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పురుడు పోసిన జనగామ కేంద్రం కాబట్టి మేడే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రచార వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ఈ మేడే కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఈ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ ఎర్రజెండా చేత పట్టుకొని నైజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని తుంగలో తొక్కి కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా నినాదాలు చేస్తూ. నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్నారని

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ. మరోవైపు ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై భారాలు వేస్తున్నారని. రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడం. దళితులకు. గిరిజనులకు రక్షణ లేకుండా కేంద్ర ప్రభుత్వం పాలన నిరసిస్తూ దేశవ్యాప్తంగా మేడే కార్యక్రమం నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య బొట్ల శ్రావణ్ రామకృష్ణమూర్తి ధరావత్ మహేందర్ భూనాద్రి వెంకటేష్, గంగరబోయిన మల్లేష్ రాజ్ మేడ ఆనందం మాదాసు సుధాకర్ బాలస్వామి కర్ణాకర్ బూడిద అంజమ్మ పద్మ మమత వరలక్ష్మి రేణుక తదితరులు పాల్గొన్నారు.

## కుంట శిఖాలకు ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ హద్దులు నిర్ణయించాలి





తొలిఅడుగు,జనగామ, ఏప్రిల్ 22: జనగామ పట్టణంలోని రంగప్ప చెరువు గార్లకుంట బండ కుంట కొత్త కుంట బతుకమ్మ కుంట (ధర్మోనికుంట) మూలోని కుంట శిఖం భూముల పరిరక్షణకు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిని నిర్ణయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఈరోజు జనగామ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రంగప్ప చెరువు సందర్శించి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రంగప్ప చెరువు చుట్టూ నివాసాలతోపాటు చెరువు శిఖం ఎఫ్.టి.ఎల్ భూమిలో అక్రమంగా వెలిసిన వెంచర్ల వల్ల చెరువు విస్తీర్ణం కుదించకపోయిందని అన్నారు. అక్రమార్కులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గత ప్రభుత్వం హయాంలో పాలకుల అధికారుల అండదండలతో అక్రమంగా వెంచర్లు చేసి ప్లాట్లు చేసి రోడ్లు వేసి అమ్మారని ఫలితంగా చెరువు విస్తీర్ణం తగ్గిపోయిందని ఆందోళన వెలిబుచ్చారు. యదేచ్ఛగా పట్టణంలో కూలగొట్టిన ఇండ్ల మట్టిని చెరువులో పోస్తున్నారని అన్నారు.పట్టణ పరిధిలోని అన్ని చెరువు కుంట శిఖాలను ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు సందర్శించి భూముల పరిరక్షణ కోసం వెంటనే ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ పరిధిలో హద్దులు నిర్ణయించాలని చెరువు శిఖాలలో ఉన్న అక్రమ వెంచర్ల లోని ప్లాట్ల రాళ్లను తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే జనగామ పట్టణ సుందరీకరణలో భాగంగా రంగప్ప చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేసి బోటింగ్ ఆహ్లాదకర వాతావరణం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, చెరువుకుంటల భూముల పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లిఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ నాయకులు ధరావత్ మహేందర్ నాయక్ భూనాద్రి వెంకటేష్ గంగారబోయిన మల్లేష్ రాజ్ మేడ ఆనంద్ కోయల్ కార్ సత్య రాంజీ సుధాకర్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ఆర్టీసీ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళర్పించిన మహమూద్ అలీ



తొలిఅడుగు,జనగామ, ఏప్రిల్ 22: ఈరోజు తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు జనాబ్ మహమ్మద్ మహమూద్ అలీ ఈనెల 27 తారీకు వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజోత్సవ మహా సభ సందర్భంగా హైదరాబాదు నుండి ఈరోజు ఉదయం వరంగల్ లో జరిగే సభాస్థాలికి వెళ్లే క్రమంలో జనగామ ఆర్టీసీ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు అనంతరం

వారు మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున జరిగే బిఆర్ఎస్ రజోత్సవ మహాసభను విజయవంతం చేయవలసిందిగా అందరినీ కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ సలీం బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు సాజిద్ భాయ్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్ గులాం భాయ్. జానీ భాయ్. హం సాత్ ఫౌండేషన్ అధ్యక్షులు బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా. రిజ్వాన్ . అన్వర్ పాషా. ఆమీర్ అక్రమ్. అక్బర్.అక్తర్. ఫజల్. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పానుగంటి ప్రవీణ్. తిప్పారపు విజయ్. రాజేష్ రెడ్డి రాజ్ కుమార్ కలిసి మహమూద్ అలీ కి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు శంకుస్థాపన మరియు కళ్యాణ్ లక్ష్మి చెక్కులను పంపిణీ


తొలిఅడుగు,మణుగూరు ఏప్రిల్ 22: ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల పరిధిలో పైలట్ ప్రాజెక్టుగా ఎన్నుకున్న లింగగూడెం గ్రామ పంచాయతీ కేంద్రంలో చీమలగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లులు శంకుస్థాపన చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇల్లు ఇపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కూడా అందరూ వినియోగించుకోవాలని యువతకు చాలా ఉపయోగకరమయిన పథకం అని తెలియజేసారు.ఈ మధ్య ప్రవేశ పెట్టిన భూభారతి పథకం ద్వారా ఎలాంటి భూమి సమస్యలు ఉన్న పరుష్కరించ పడతాయని పూర్వం ఉన్న ధరణి పథకం ద్వారా అనేక మంది ప్రజలు ఇబందులు పడ్డారని భూభారతి ద్వారా అలాంటి సమస్యలన్నీ పరిష్కారం దొరుకుతుంది అని ఏ సమస్య ఉన్న %వీతీశీ% గారిని సంప్రదించండి అని తెలియజేసారు. నన్ను గెలిపించినందుకు అనుక్షణం మీకోసం ఏ పనైనా చేస్తానని ఎలాంటి సమస్య ఉన్న నన్ను సంప్రదించండి అని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకున్న లింగగూడెం గ్రామ పంచాయతీ రాష్ట్రానికే మార్గదర్శకంగా నిలవాలని అధికారులు కూడా అందుకు అనుకూలంగా పని చేయాలనీ ఆదేశాలిచారు. అనంతరం కళ్యాణి లక్ష్మి అర్హులైన వారికి మొత్తంగా రు.27,03132/- (ఇరవై ఏడు లక్షల మూడు వేల నూట ముప్పై రెండు రూపాయలు ) అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడెం ముత్యమాచారి, %జూంతీ-



జూజతీ% యువసేన కో-ఆర్డినేటర్ %యాఖ% ఖదీర్, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, %మావీజ% డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దార అశోక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాలు విడుదల

- ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ
- ఇంటర్ మొదటి సంవత్సరంలో దూలం తనుషా మొదటి స్థానం



తొలిఅడుగు గుండాల ఏప్రిల్ 22 : గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ మొదటి సంవత్సరం చదుతున్న దూలం తనుషా తన ప్రతిభను కనపరుచుకుంది, 442 మార్కులకు గాను, 421 సాధించి, ఇంతటి ప్రతిభను సాధించడానికి గల కారణం ప్రభుత్వ కళాశాలలోని ఉన్న అధ్యాపకులు, మరియు కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులకు భోధించిన, విద్య విధానం, అని అన్నారు, ప్రభుత్వ కళాశాల విద్యార్థిని మొదటి స్థానం సాధించినందుకు ఎంతో సంతోషంగా, గౌరవంగా ఉందన్నారు, దూలం తనుషా ను అభినందించినట్టు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య తెలిపారు.

## ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం




తొలిఅడుగు,మణుగూరు ఏప్రిల్ 22: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడం ప్రజల్లో అవగాహన కల్పించడం దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించడం సముచితమని సింగరేణి ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు అన్నారు.ధరిత్రి దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో కొండాపురం సి ఎస్ పి రైల్వే సైడింగ్ ఆవరణలో సి ఎస్ పి ఇన్ చార్జ్ డీజీఎం వి మదన్ నాయక్ తో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పర్యావరణ పరిరక్షణ నిర్లక్ష్యం చేయడం ఫలితంగా మానవాళి ఎనలేని మూల్యాన్ని చెల్లించుకుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సందర్భం ఏదైనా ఎండి బలరాం స్ఫూర్తితో సివిల్ డిపార్ట్మెంట్ ప్రోత్సాహంతో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిర్వహిస్తున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను ఆయన అభినందించారు.అదేవిధంగా పీవీ కాలనీ సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆవరణలో ఉప ముఖ్య వైద్యాధికారిణి మేరీ కుమారి ముఖ్యఅతిథిగా వైద్యులతో కలిసి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో సివిల్ సూపర్డెంట్ ఇంజనీర్ పాత్రుడు, సింగరేణి వైద్యులు డాక్టర్ పి శేషగిరిరావు, డాక్టర్ తాళ్లూరి సురేష్, డాక్టర్ ఇన్నయ్య, సివిల్ సూపర్వైజర్లు నవీన్ కుమార్, వత్సవాయి రవి వర్మ, సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్డి నాసర్ పాషా, కార్యక్రమ సమన్వయకర్త ఏ మంగీలాల్, రైల్వే కాంటాక్ట్ కార్మికులు యు శివరామకృష్ణ, కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఏ ఉత్తర కుమారి, ఏ ఉమామహేశ్వరి, జి కాంతమ్మ, సిహెచ్ రేణుక సింగరేణి సెక్యూరిటీ గార్డ్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## విధినిర్వహణలో ప్రజల యొక్క మన్ననలు పొందాలన్నారు


- ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దు
- మీరు పని చేసే చోట ఎవరైనా అవమానపరిచిన మానసికంగా హింసించిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి
- సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి
- సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి
- మనిషి మనుగడకు ఓపిక చాలా ముఖ్యమని తెలిపారు
- గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా




తొలిఅడుగు, గజ్వేల్ : ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లకు నర్సులకు, మరియు సిబ్బందికి మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్/ పోక్సో/ షీటీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, మరియు గజ్వేల్ షీటీమ్ బృందంలి ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని ఉద్యోగాలు నిర్వహించాలని సూచించారు. సామాజిక రుగ్మతల గురించి సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో మరియు యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.

మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన షీటీమ్ సిబ్బందికి సమాచారం అందించాలని లేదంటే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగితే మౌనంగా ఉండి భరించవద్దని తెలిపారు. ప్రతి సమస్యకు తప్పకుండా పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ అన్నపూర్ణ, డాక్టర్ మంజుల మరియు హాస్పిటల్ సిబ్బంది, గజ్వెల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య , కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలకు ఘనసన్మానం



తొలిఅడుగు గుండాల ఏప్రిల్ 22 : గుండాల మండలం వేపలగడ్డ గ్రామంలోని ఎంపిపిస్ పాఠశాల యందు గత 8 సంవత్సరాలు ఉపాధ్యాయురాలుగా పని చేసి, ట్రాన్స్ఫర్ మీద నాగారం లోని పాఠశాలకు వెళ్లిన రామతులసి గారిని మంగళవారం రోజున, సహా ఉపాధ్యాయులు, పి కమల, జె వైమావతి, మరియు విద్యార్థులు, వారి తల్లి తండ్రులు, పుష్ప గుచలతో, మరియు శ్యాలవతో, ఘనంగా సన్మానం చేశారు.

## భద్రాచల తలంబ్రాలు, గోటి తలంబ్రాలు కళ్యానానికి అందజేసి



తొలిఅడుగు, గజ్వె : మంగళవారం నాడు గజ్వేల్ లోని జరిగే సీతారామ, ఉమామహేశ్వరుల కల్యానానికి భద్రాచలం ముత్యాల తలంబ్రాలు 10కిలోలు మరియు గోటి తలంబ్రాలు అందించి రామభక్తిని చాటుకున్నారని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గారని అభినందించారు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల సీతారాముల కళ్యానానికి 250కిలోల గోటి తలంబ్రాలు అందించి, కళ్యాణంతరం తిరిగి 100కిలోల ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చిన ఘనత రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. 500 సంవత్సరాల చరిత్ర కలిగిన గజ్వేల్ లోని సీతారామ ఉమామహేశ్వర కల్యానానికి ఒక చరిత్ర ఉంది. అది శ్రీరామనవమి రోజు భద్రాచలంలో కళ్యాణం ఐన తర్వాత 15రోజులకు ఇక్కడ జరుగును. ఎందుకంటే అప్పటి పూర్వికులు భద్రాచలం వెళ్లి కళ్యాణం తిలకించి ఆ కల్యాణ ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి వాటితో కళ్యాణం చేసే వారని. ఆ పూర్వికుల తీసుకొచ్చే ఇచ్చే భద్రాచల ముత్యాల తలంబ్రాలను నేడు రామకోటి రామరాజు దంపతులు ఆ కథను చరిత్తార్థం చేశారన్నారు. 10కిలోల ముత్యాల తలంబ్రాలు, వేలాది భక్తులచే ఒలిచిన గోటి తలంబ్రాలు అందించి చరిత్రను సువర్ణక్షరాలతో లిఖించారన్నారు. భద్రాచల దేవస్థానం మరో భక్త రామదాసుగా కీర్తించడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం అన్నారు.

ముత్యాల తలంబ్రాలను ఆలయం కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేషబాబు, అధ్యక్షులు కాల్వ శ్రీధర్ రావు, రెబల్లి జితేందర్, ఏస్సీ శ్రీను, కల్యాంకర్ నర్సింగారావు, బొగ్గుల సురేష్, హరిణి మేడం, మెతుకు నర్సింలు, రవి తదితరులు పాల్గొన్నారు.

## గానుగుపహాడ్ లో "పోషణ పక్షం సదస్సు చిరుధాన్యాలతో ఎంతో ఆరోగ్యం




తొలిఅడుగు జనగామ, ఏప్రిల్ 22 : జనగామ రూరల్ జనగామ మండలంలోని గానుగుపహాడ్ అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. గర్భిణులు ,బాలింతలు, బాలికలు, చిన్నారుల్లో పౌష్టికాహార లోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా(పోషణ పక్షం) నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రోజున లిఅంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాల్లో భాగంగా అవగాహన సదస్సు అంగన్వాడీ టీచర్ దడిగే పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పోషకాహార వంటలు తయారుచేసి స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శించారు ,అదేవిధంగా శ్రీమంతాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం శారద హాజరై వారు మాట్లాడుతూ లబ్ధిదారులు, తల్లులకు పోషణ విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లి పాల ఆవశ్యకత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పౌష్టికాహార లోపంతో బాధపడే చిన్నారులను గుర్తించి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. వంటల పోటీలు, పోషకాహార ప్రభాతభేరి, పోషణ ర్యాలీలు, యోగాపై అవగాహన, కిచెన్ గార్డెనింగ్ వంటివి నిర్వహిస్తున్నామన్నారు .పౌష్టికాహారలోపం లేని గ్రామం, సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా సరైన పోషణ, పౌష్టికాహారం, తాగునీరు పరిశుభ్రతపై అంగన్‌వాడీ టీచర్లు అధికారులు అవగాహన కల్పిస్తున్నారనీ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందే సేవలను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు తెలియపరిచేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు .ఖాళీ ప్రదేశం ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో పెరటి తోటల పెంపకం, పెంచే మొక్కలను పెంచే విధంగా కృషి చేస్తున్నామన్నారు. చిన్నారులు, కిశోర బాలికలు, బాలింతలను పోషకాహారలోపం నుంచి విముక్తులను చేయడం ఆరోగ్యవంతులను చేయడానికి పోషణ్ పక్వాడా దోహదపడనుంది.పోషన్ పక్వాడా లో ప్రధానాంశాలు ప్రజల్లోకి వెళ్లే లా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. పదిహేను రోజుల పాటు జరిగే కార్యక్రమంలో అనేక విషయాలను ప్రజల వద్దకు చేరేలా చర్యలు తీసుకుంటున్నాం.మాత, శిశువు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు భారతావని బలంగా ఉంటుంది. దీన్ని దష్టిలో పెట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంది. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించేందుకు ప్రాధాన్యనిస్తున్నాయి. చిన్నారులు, గర్భిణుల్లో రక్తహీనత నివారణకు పోషన్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పతిఏటా మార్చిలో 15 రోజుల పాటు పోషన్ పక్వాడా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారుల పోషణ స్థాయిని మెరుగుపరచడంలో పురుషుల భాగస్వామ్యం ప్రాముఖ్యతను పెంచడం, శిశువు పుట్టినప్పటి నుంచి వెయ్యి రోజుల వరకు శిశు పోషణ, పౌష్టికాహారం, ఆహార వైవిధ్యం, రక్తహీనత, విరేచనాల నివారణ, పరిశుభ్రతపై ప్రధాన ప్రచార అస్త్రాలుగా పోషన్ పక్వాడా కార్యక్రమాలు చేపడుతున్నారు.భార్యాభర్తలకు వంటల పోటీలు నిర్వహించి గర్భిణులు బాలింతలు చిన్న పిల్లలు ఉన్న మహిళలకు భర్తల సహకారం ఎంత అవసరమో సవివరంగా వివరిస్తారు. పనిచేసే కార్మిక మహిళలకు సైతం వారి భర్తల సహకారం గురించి అర్థమయ్యేలా చెబుతారు. కూరగాయల సాగు, విద్య మీద, అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలలు కళాశాలల తోపాటు హాస్టల్స్లో ఎలా ఏర్పాటు చేయాలో వివరిస్తారు. ఈ సందర్భంగా మనకు స్థానికంగా దొరికే చిరుధాన్యాలు వాటి యొక్క పోషక విలువల గురించి వివరించి నిర్వహించేటువంటి పోషణ పక్షం ముఖ్య ఉద్దేశం అన్నారు లిఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త గుర్రం సునీత బాలమ్మ,మాధవి, దడిగే సంధ్యారాణి, కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోని కెసిఆర్



తొలిఅడుగు గజ్వేల్ ఏప్రిల్ 22: ఫామ్ హౌస్ కె పరిమితం ఐనా కెసిఆర్ నమ్మి ఓట్లు వేసి మూడుసార్లు గెలిపిస్తే ప్రజల సమస్యలు పట్టించుకోకుండా అధికార దాహం కోసం తండ్రీకొడుకులు పాకులాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ తీవ్రంగా విమర్శించారు. సిద్దిపేట జిల్లా:- గజ్వేల్ పట్టణంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ను నమ్మి గజ్వేల్ ప్రజలు మూడుసార్లు గెలిపిస్తే ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని ఫామ్ హౌస్ నుండి గజ్వేల్ ప్రజల సమస్యలు పరిష్కరించాలని రెండుసార్లు సీఎం హోదాలో ఉండి పట్టణ ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయలేదని రెండు వందల మీటర్ల రింగ్ రోడ్డు పూర్తి చేయలేదని ఇంద్ర పార్క్ కోట మైసమ్మ రోడ్డు పూర్తి చేయలేదని మున్సిపాలిటీ పరిధిలో ఏ ఒక్క వార్డులోనైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిసి రోడ్లు పూర్తి చేశారా అని ఆయన ప్రశ్నించారు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన బంగ్లాలు బూతు బంగారు గా మారాయని ప్రజలకు అవసరం లేకుండా బస్టాండ్ మహతి ఆడిటోరియం నిర్మించారని ఎడ్యుకేషన్ హబ్ లో అసంపూర్తి నిర్మాణాలు చేపట్టడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందన్నారు గత ఏడాది కాలం నుండి కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయకుండా ఆర్థికంగా నష్టపరుస్తున్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో గజ్వేల్ నియోజకవర్గానికి నిధులు తెస్తూ సిసి రోడ్లు ప్రజల మంచినీటి అవసరాల కోసం మంచినీటి బోర్లు ఏర్పాటు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు కెసిఆర్ కు రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా ఉన్న గజ్వేల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వర్తించాలని ఇప్పటికైనా ప్రజల సమస్యలు తీర్చడానికి కృషి చేయాలని నక్క రాములు గౌడ్ కేసీఆర్ ను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అక్కారం యాదగిరి, అజ్గర్, మన్నె అరుణ్ కుమార్ , శ్రావణ్ కుమార్ దయ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న హస్తం అందించిన కొలుముల దామోదర్ యాదవ్ ఎన్ఆర్ఐ కెనడా




తొలి అడుగు న్యూస్ ధర్మపురి నియోజకవర్గం: పెద్దపల్లిజిల్లా జులపల్లి మండల అబ్బాపూర్ గ్రామానికి చెందిన కాచ్చు కొమురయ్య కురుమ గారి కుమారుడు కాచ్చు తిరుపతి.. కరీంనగర్ మెడికేవర్ హాస్పిటల్ అనారోగ్యంతో చేరగా వైద్య ఖర్చులకు డబ్బులు లేవని ఆర్థిక సహాయం కావాలని ఫోన్ ద్వారా, కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా గారికి,

పేషెంట్ తండ్రి కచ్చు కొమురయ్య కురుమ విషయాన్ని వివరించగా వెంటనే స్పందించిన కొలుముల తాత్కాలికంగా 10,000- పదివేలరూపాయలు పంపగా ?50 ను అబ్బపూర్ గ్రామ ఫౌండేషన్ సభ్యుడు కొమ్మ రాజేశం, పేషంట్ తండ్రి కచ్చు కొమురయ్య కుర్మ గారికి అందజేశారు, ఈ సందర్భంగా ఖర్చు కొమురయ్య కుర్మగా మాట్లాడుతూ అడగగానే ఆపద్బాంధవుల 10000 రూపాయలు పంపించినందుకు దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా గారికి కృతజ్ఞతలు తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో కొలుముల ఫౌండేషన్ సభ్యులు మరియు గ్రామ నాయకులు జక్కనీ మల్లేశం,పెద్దిరెడ్డి కృష్ణ రెడ్డి,కత్తెర్ల కొమురయ్య,జన్నారపుశ్రీనివాస్,కనుకం జెలుపతి,భైరా భక్కయ్య పాల్గొన్నారు.

## ప్రజలతో మాట్లాడితే కేసులు పెడతారా..?




తొలిఅడుగు, హుజురాబాద్ : గుండెడు గ్రామం, కమలాపూర్ మండలం, హన్మకొండ జిల్లా గుండెడు గ్రామం ప్రజలపై క్వారీ యజమాని మనోజ్ రెడ్డి అరాచక రాజ్యం

గ్రామ హక్కుల కోసం పోరాడిన %మీూా% పాడి కౌశిక్ రెడ్డి గారిని అవమానించిన మనోజ్ రెడ్డిపై కేసు! హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గుండెడు గ్రామ ప్రజలు, క్వారీ యజమాని మనోజ్ రెడ్డి పెడుతున్న అక్రమాలు, మోసాలు, పర్యావరణ విధ్వంసం పై గళం విప్పారు. మానవత్వాన్ని మరిచిన మనోజ్ రెడ్డి గ్రామ దేవాలయాల కోసం రూ. 25 లక్షలు ఇస్తా అని హామీ ఇచ్చి కేవలం రూ. 15 లక్షలు ఇచ్చి మిగతా డబ్బు మోసం! గ్రామ ప్రజలు %మీూా% గారి వద్దకు వెళ్లగా%ొా% పాడి కౌశిక్ రెడ్డి గారు వెంటనే స్పందించి, మనోజ్ రెడ్డికి ఫోన్ చేశారు. అయితే%ొా% తాను చేసిన తప్పుల మీద సిగ్గుపడాల్సిన మనోజ్ రెడ్డి%ొా మీూా% గారినే అసభ్యంగా అవమానించటం సిగ్గుచేటు! ఖనిజ సంపదతో గ్రామాన్ని నాశనం చేస్తున్నాడు గుండెడు లో అక్రమంగా క్వారీ నడుపుతూ, భారీ శబ్దాలతో ప్రజలను, పశువులను, పంటలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాడు! పర్యావరణం దెబ్బతినిపోతోంది%ొా% ఊరి ఆరోగ్యం ముంచుకొస్తోంది! గ్రామం ప్రశాంతతని నాశనం చేస్తున్నాడు ఈ క్వారీ మాఫియా! గ్రామస్థుల ధైర్యవంతమైన ఫిర్యాదు %-% పోలీస్ స్టేషన్ లో కేసు! గ్రామ ప్రజలు కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, మనోజ్ రెడ్డి మీద క్రింది ఆరోపణలు చేశారు: హామీని ఉల్లంఘించి గ్రామా ప్రజలను మోసం చేసాడు అక్రమంగా క్వారీ నడుపడం పర్యావరణం, పంటలు, పశువులు, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించడం ప్రజల డిమాండ్: తక్షణమే మనోజ్ రెడ్డిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోండి! గ్రామాన్ని, ప్రజల హక్కులను రక్షించండి!

## మెగా ఛాంపియన్ షిప్ 2025 రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలి




తొలిఅడుగు, హుజురాబాద్: తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో రిథమ్ డ్యాన్స్ అకాడమీ వారు నిర్వహిస్తున్న మెగా ఛాంపియన్ షిప్ 2025 పోటీలను విజయవంతం చేయాలని జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు మంగళవారం రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రోగ్రాం కి సంబంధించిన పోస్టర్ తో పాటు కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ఈనెల 26 27 తేదీలలో జమ్మికుంట పట్టణం డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు క్లాసికల్ వెస్ట్రన్ జానపదం మిమిక్రీ మరియు పాటల పోటీలను ఈ ప్రాంత కళాకారులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు జమ్మికుంట ప్రాంతంలో ఇంత పెద్ద గొప్ప ప్రోగ్రాంని ఏర్పాటు చేసిన తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు గ్రౌండ్ మాస్టర్ కలేగురి సంతోష్ ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ లెనిన్ కు విప్లవ జోహార్లు



తొలిఅడుగు గుండాల ఏప్రిల్ 22:- సీపీఐ (ఎం.ఎల్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ గుండాల మండల కార్యాలయం లో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) గుండాల మండల కమిటీ కార్యదర్శి కొమరం శాంతయ్య పార్టీ జెండాను ఎగరవేశారు.

ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాచర్ల సత్యన్న మాట్లాడుతూ

రష్యన్ బోల్సివిక్ నిర్మాతగా, అక్టోబర్ విప్లవ సారథిగా, కమ్యూనిస్టు విప్లవోద్యమానికి సైద్ధాంతిక భూమిక జోడించిన విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ది వేరోచిత చరిత్ర అన్నారు,ఈ చరిత్రకు వారసత్వం విప్లవోద్యమాన్ని అన్నారు.భారతదేశంలో 1925లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందన్నారు. సిపిఐ, సిపిఎం పార్టీల పార్లమెంటరీ అంతా పైన పాలకవర్గాలతో కలిసిన మితవాద ఆచరణ పైన తిరుగుబాటుగా విప్లవకారులు 1969 ఏప్రిల్ 22న సీపీఐ (ఎం.ఎల్) ఏర్పాటును ప్రకటించారన్నారు. 1969 ఏప్రిల్ 22న రివిజనిజం మీద పార్లమెంటరీ పంథాకు వ్యతిరేకంగా విప్లవకారులు ఒక పార్టీగా సిపిఐ (ఎం.ఎల్) ను ఏర్పాటు చేసుకున్న రోజన్నారు. ఐతే ఈ విప్లవోద్యమం మితవాదం, అతివాదంకు గురైందన్నారు. వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ విలువైన త్యాగపూరిత పోరాట వారసత్వాన్ని స్వీకరిద్దామని అన్నారు. ప్రజాపంథా లో విప్లవోద్యమ నిర్మాణం చేయడమే అమరులకు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ మాస్ లైన్ మండలా నాయకులు తెల్లం రాజు సనప కుమార్ దుగ్గి రాంబాబు ఈసం కృష్ణ పూణే మంగయ్య కుంజ నరేష్ సనప కిషన్ధర్.తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసమే కాంగ్రెస్ 'జై భీమ్' నినాదం..




తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొందుర్గు మండల కేంద్రంలో తలపెట్టిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ కార్యక్రమం దొంగే 'దొంగ దొంగ' అని అరిచినట్లుగా ఉందని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ మహనీయుడిని అవమానించడానికి అనేక కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు మంగళహారతులు పట్టడం కాంగ్రెస్ పార్టీ సిగ్గులేని చర్య అన్నారు. ఆనాడు అంబేద్కర్ గారిని సార్వత్రిక ఎన్నికల్లో ఓడించి తీవ్రంగా అవమానించిందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాలరాసి దేశంలో ఎమర్జెన్సీ విధించిన నీచపు చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు. అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వని మీరా యాత్రలు చేసేది? అని ప్రశ్నించారు. అంబేద్కర్ మహనీయుడి పంచ తీర్థాలు అభివృద్ధి చేసిన ఘనత బిజెపిది అని అన్నారు. 6 గ్యారంటీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న కపట నాటకాలు మాని 6 గ్యారంటీలు, 66 హామీలను అమలు చేయాలని సూచించారు. మీ కుట్రలు చూసి అంబేద్కర్ ఆత్మ ఘోషిస్తుందని అన్నారు.

## బాలల సాహిత్య జాతీయ స్థాయి పోటీ లో జూలూరు పాడు వాసికి రెండొవ స్థానం.!



తొలిఅడుగు న్యూస్( ఏప్రిల్ 22)మాచిరాజు బాల సాహిత్య పీఠం వారు ప్రతిష్టాత్మకంగా జాతీయస్థాయిలో నిర్వహించిన బాలల కథల పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల నందు ఏడో తరగతి చదువుతున్న భూక్యా వర్షిత రాసిన జంక్ ఫుడ్ తింటే అనే కథకు జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం వచ్చిన సందర్భంగా ఈరోజు పాఠశాల ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో వర్షితాను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ మరియు యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్.

## ఘనంగా సిపిఐ (ఎం-ఎల్) ఆవిర్భావ దినోత్సవం



తొలిఅడుగు గుండాల ఏప్రిల్ 22 :-లి ప్రపంచ కమ్యూనిస్టు నాయకుడు రష్యా విప్లవోద్యమ నేత కామ్రేడ్ లెనిన్ జయంతిని, సిపిఐ (ఎం-ఎల్) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని, పురస్కరించుకొని గుండాల మండలంలో కాచనపల్లి, చెట్టుపల్లి, కొడవటించ,చీమల గూడెం, నర్సాపురం తండ, కన్నాయిగూడెం, లక్ష్మీపురం,రోళ్లగడ్డ, ముత్తాపురం, గలభ, తూరుబాక, తూరుబాక ఎస్సీ కాలనీ తదితర గ్రామాలలో ఘనంగా లెనిన్ జయంతి, సిపిఐ (ఎంఎల్ )ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా నాయకులు కొమరం సీతారాములు, మండల కార్యదర్శి అరెం నరేష్ మాట్లాడుతూ 1968 లో సిపిఎం రీజనిస్ట్ రాజకీయాలను వ్యతిరేకిస్తూ 1969 ఏప్రిల్ 22న పీడిత ప్రజల ఆశాజ్యోతి సిపిఐ (ఎం-ఎల్) ఆవిర్భవించి దున్నేవానికే భూమి కావాలని నినాదంతో గోదావరి లోయ పరివాహక ప్రాంతాలలో గిరిజనులను, గిరిజనేతర పేద ప్రజలను సమీకరించి లక్షలాది ఎకరాల పోడు భూములను కొట్టించి వాటి పట్టాల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించి పట్టాలు సాధించిందని అన్నారు.ఈ క్రమంలో అతివాద ,మితవాద ధోరణులకు గురై అనేక చీలికలకు గురైనప్పటికీ ఇప్పటికీ సిపిఐ (ఎం-ఎల్ )న్యూ డెమోక్రసీ పేద ప్రజల తలలో నాలుకల పనిచేస్తుందని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు యాసారపు వెంకన్న, పరిశిక రవి, గడ్డం లాలయ్య,ఈసం కృష్ణన్న, పూణెం నరసన్న, మోకాళ్ళ సూర్యనారాయణ, భానుతు లాలు, మా నాల ఉపేందర్, వాగబోయిన సుందర్రావు, పూణేం పొట్టయ్య, తాటి రమేష్, మోకాళ్ళ పోతయ్య, కల్తీ ప్రభాకర్, గడ్డం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్తించాలి..



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అనేక సంవత్సరాలుగా సీనియర్ మేటుగా పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులను ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్తించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షాద్నగర్ నియోజకవర్గం కన్వీనర్ శ్రీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మంగళవారం నాడు ఫరూక్నగర్ మండలంలోని కడియాల కుంట తండా గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న కార్మికులతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ ఎండలో పని చేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు 9 వారాలుగా పెండింగ్లో ఉన్న కూలి డబ్బులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని. అదే విధంగా కనీస పని దినాలు100 రోజుల నుంచి 200 రోజులకు పెంచాలని కనీస వేతనం 307 రూపాయల నుంచి 800 పెంచాలని మెజర్మెంట్ లేకుండా పని కల్పించాలని ఎర్రటి ఎండకు ఉపాధి కార్మికులకు మంచినీటి సౌకర్యం మెడికల్ కిట్టు అందుబాటులోకి తేవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పని కల్పించి జాబ్ కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు. ఇప్పటికే జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసామని వెంటనే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని కూలీలకు వారం వారం కూలీ డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. లేనిచో ఉపాధి హామీ కార్మికులతో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు ఉపాధి కార్మికులు. శంకర్. దీప్లా నాయక్. లింగం నాయక్. సంతోష్ నాయక్. లోక. ముత్యాలు. గౌరీ శంకర్. వెంకీ. తదితరులు పాల్గొన్నారు.

## అన్ని జన్మలలో కల్లా మానవ జన్మే అత్యుత్తమం డా. కొమ్ము వెంకన్న బాబు..



తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ : అన్ని జన్మలలో మానవ జన్మే అత్యుత్తమమైనదని, దీనిని సార్థకం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు పేర్కొన్నారు. మంగళవారం నాడు షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి, రామ్‌నగర్ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో కీర్తిశేషులు అడిషనల్ ఎస్పీ పద్మాకర్ రావు జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. వెంకన్న బాబు మాట్లాడుతూ మనిషిగా జన్మించాక ఎంతకాలం బ్రతికామో కాదు సమాజానికి ఎంత సేవ చేశామన్నదే ముఖ్యం అని పేర్కొన్నారు. మానవ జీవిత విలువలపై పాఠం చెప్పిన ఆయన, కీర్తిశేషులు పద్మాకర్ రావు సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.అనంతరం పిల్లలకు ఉచితంగా పలకలు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. అలాగే, సీనియర్ సిటిజన్లను సత్కరించి ఘనంగా సంబరాలు జరిపారు.. ఈ కార్యక్రమంలో రాధా పద్మాకర్ రావు, అర్జున్ రావు, సూపర్‌వైజర్ వెంకటమ్మ, టీచర్లు పద్మ, జయమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై వెంటనే అధికారులు పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే



తొలిఅడుగు, న్యూస్: సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, డ్రైనేజీలు సిసి రోడ్లు మంచినీరు సమస్య వాటితో పాటు ప్రభుత్వం ప్రకటించిన, ఆరు గ్యారెంటీ లు అమలు చేయాలని ల వేపలగడ్డ గ్రామంలో సర్వే నిర్వహించడం జరిగింది, ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని అదే గ్రామంలో ఉపాధి ప్రకటన జరిగింది, ఉపాధి కార్మికులు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు టెంటు ఒకటి వేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు, వారి సమస్యలు పరిష్కారం కావట్లేదని అన్నారు, ఆత్మీయ భరోసా ప్రతి భూమి లేని కుటుంబానికి 12,000 ఇవ్వాలని, మా లక్ష్మి పథకం 2500 ఇవ్వలేదని, గ్యాస్ సబ్సిడీ రావట్లేదని, 4000 పింఛను ఇవ్వట్లేదని, ఈ సమస్యల పైన ఏప్రిల్ బుధవారం 23న బూర్గంపాడు ఎంపీడీవో కార్యాలయం ముందు సమస్యలతో కూడిన వ్యక్తిగత దరఖాస్తు పత్రాలతో పెద్ద ఎత్తున ధర్నా ఆందోళన చేయబోతున్నామని వెంటనే ప్రభుత్వం ఈ యొక్క సమస్యల్ని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కుంజా రాంబాబు, వర్స కృష్ణ, బోర్ర దారుగా, వర్స నాగయ్య, వార్స భద్రమ్మ, మడకం నాగమ్మ, కుంజ భద్రమ్మ, బోర్ర భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు